# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్ధిపేట


మంగళవారం 28 నవంబర్ 2023


# సంగారెడ్డి వరకు 'మెట్రో'



- 70 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు..
- రాయి ఏదో రత్నం ఏదో ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలి.
- చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించండి
- సంగారెడ్డిలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్.



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి నియోజకవర్గం అతి త్వరలో ఐటీ హబ్ గా మారబోతుందని, మెట్రో రైలు విస్తరణ చేపట్టి సంగారెడ్డి సర్వతో ముక్కా భివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని రాబోయే ఐదు సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు.


వివరాలు 2లో


## కాంగ్రెస్ పార్టీ కుట్రతోనే...

## రాష్ట్రంలో రైతుబంధు నిలుపుదల

- డిసెంబర్ 3న తామె రైతుబంధు పంపిణీ చేస్తాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావ్






వివరాలు 2లో


## కుటుంబ పాలనతో...

# కారు చీకట్లు..!

ఏ నీళ్ళు నిధులు నియామకాల కోసం తెలంగాణా రాష్ట్రం సాదించుకొన్నమో అవన్నీ నిర్వీర్యం

బి జె పి పార్టీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు




వివరాలు 2లో




## ఇందిరమ్మను దూషించిన కేసీఆర్‌కు..

# బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మీదే..!

: ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; భారతదేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాన్ని సైతం త్యాజించిన ఇందిరమ్మను దూషించిన కేసీఆర్ కు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరిపై ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే అన్నారు అభివృద్ధి పథకాల పేరుతో లక్షల కోట్లు దండుకొని ప్రజాపాలనను గాలికి వదిలేసిన ఫామ్హౌస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పెర్మనెంట్గా ఇంటికి పంపాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు సోమవారం నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తరపున ప్రచారం కోసం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మల్లికార్జున కార్గే పాల్గొని ప్రసంగించారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జూడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ వివిధ రాష్ట్రాల ప్రజలతో మమేకమై సమస్యల అధ్యయనం చేశారన్నారు ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గాంధీ కుటుంబీకులను దూషించడం సరికాదన్న 2014 కు ముందు తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్లో ఉందన్నారు కెసిఆర్ 560 వేలకోట్ల అప్పులు చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి దళితునితో పరిపాలన సాధ్యం కాదని చెప్పించి దళిత జాతికి అన్యాయం చేశారన్నారు దళిత బంధు భూ పంపిణీ పోడు భూముల సమస్య ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మరో మారు వంచిస్తున్నారన్నారు డబుల్ బెడ్ రూమ్ ధరణి ప్రాజెక్టుల నిర్మాణం లో పథకాలతో లక్షల కోట్లు కేసిఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు ఎలక్షన్ కమిషన్ రైతుబంధును ఆపమని ఆదేశాలు ఇస్తే కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ కుటుంబీకులు భోజనాలు చేస్తున్నారన్నారు మహాలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సౌకర్యాలను నూతన పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు నర్సాపూర్ నియోజకవర్గంలో రాజిరెడ్డి గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.

సూర్య
మంగళవారం 28 నవంబర్ 2023

# సంగారెడ్డి వరకు ' మెట్రో '

*మొదటిపేజీ తరువాయి...*

సోమవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ తార డిగ్రీ కళాశాలలో బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 70 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర ప్రజలందరికీ తెలుసునని ఆ పార్టీ పరిపాలన దేశవ్యాప్తంగా ప్రజలందరూ చూశారని వాళ్ల అసమర్థత తెలంగాణ వెనుక పాటు తనానికి కారణమని ఆరోపించారు. ప్రజలందరూ విజ్ఞతతో రాయి ఏదో రత్నం ఏదో ప్రజలు తెలుసుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. నియోజవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కాలుష్యాన్ని నియంత్రించడానికి అన్ని రకాల ప్రభుత్వ చర్యలు చేపట్టామని స్పష్టం చేశాడు. ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలను యువతకు అందించామని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. మెట్రో రైల్ విస్తరణతో కార్మికులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని సమయానికి పరిశ్రమలకు వెళ్లడానికి వీలవుతుందని తద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పరిశ్రమలకు పవర్ హాలిడేలో ఉండేవని నేడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున విద్యుత్ అందిస్తూ పారిశ్రామిక యాజమాన్యాలకు అండగా నిలుస్తూ అభివృద్ధిలో ముందుకు వెళుతున్నామన్నారు. పరిశ్రమలలో కాలుష్యం తగ్గడానికి కామన్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధమైన చర్యలను ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది అన్నారు.. మానవీయ కోణంలో నిరుపేదల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ప్రపంచ పటంలో హైదరాబాదును విశ్వ నగరంగా తీర్చిదిద్ది పెట్టుబడులకు కేంద్రంగా విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు స్పష్టమైన చర్యలకు రూపకల్పన చేశామని అన్నారు. సంక్షేమం అభివృద్ధి దేశ ప్రజలందరికీ ఆదర్శ దాయంగా చేపడుతున్న పరిపాలన విధానానికి ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. అసైన్ భూములను ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని ఈ మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అసేన్ భూములను క్రమబద్ధీకరించేందుకు కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ఈనెల 30న జరుగుతున్న ఎన్నికలలో చింతా ప్రభాకర్ ను పెద్ద ఎత్తున కారు గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించి ప్రభుత్వంలో భాగస్వాములు

# గజ్వేల్ ప్రజలు చరిత్ర రాయబోతున్నారు

- గజ్వేల్ ప్రజలు తలుచుకుంటే ఈ నియంతను ఓడించగలరు
- రాష్ట్రం ఏమైనా రెడ్ల జాగీరా.. వెలమల జాగీరా..
- బీసీలు ముఖ్యమంత్రి కావొద్దా..
- బీజేపీని గెలిపిస్తే బీసీలు ముఖ్యమంత్రి అయితరు
- 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో బీసీలు ముఖ్యమంత్రి కాలే
- ఈటెలను గెలిపిస్తే గజ్వేల్ నుండి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉంది
- రెడ్లు వెలమలను ఓడించండి
- ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించండి
- బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి సామాజిక కార్యకర్త ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

గజ్వేల్, మేజర్ న్యూస్; ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఓడించి గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు చరిత్రను రాయబోతున్నారని ఈ చరిత్ర రాయాలంటే అందరికీ రాదన్నారు తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి సామాజిక కార్యకర్త ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్. సోమవారం గజ్వేల్ లో తెలంగాణ హై కోర్ట్ సీనియర్ న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్, బీసీ న్యాయవాదుల సంఘం సభ్యులు ఐటి నిపునులు ఓం ప్రకాష్ యాదవ్ తో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాలుగు శాతం ఉన్న రెడ్లు 40 ఏళ్లు పరిపాలన చేశారన్నారు. అలాగే మూడు శాతం జనాభా కలిగిన కమ్మలు 16 ఏళ్లు పరిపాలించారన్నారు. ఒక శాతం జనాభా లేని విలమలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆరు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా తెలంగాణలో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. చివరికి వైశ్య కమ్యూనిటీ, బ్రాహ్మణ కమ్యూనిటీ, ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ వారు కూడా ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కానీ 52 శాతం ఉన్న బీసీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ, తెలంగాణలో కానీ ఇంతవరకు ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణం రెడ్డి సామాజిక వర్గం అని వ్యాఖ్యానించారు. కావాలని వాళ్లు మాత్రమే గెలుస్తారని వాళ్లు మాత్రమే పాలిస్తరని వాళ్లకు టికెట్లు ఇస్తే గెలుస్తారని సర్వేలు నిర్వహించి ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న రేవంత్ రెడ్డి ఈ కుట్రకు తెరలేపి కాంగ్రెస్ పార్టీలో ఇవాళ 46 సీట్లు రెడ్లకు ఏ ప్రాతిపదికన ఇచ్చారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. రెడ్ల జనాభా జనాభాలో ఐదు శాతం నుండి 5.6% మాత్రమే ఉన్నారని కానీ వారికి రావాల్సిన సీట్లు ఎన్ని వారికి మీరు ఇచ్చిన సీట్లు ఎన్ని అని సామాజిక తెలంగాణ కోసం మాట్లాడుతున్న మీరు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో 12 మంది రెడ్లు ముఖ్యమంత్రి కోసం వేచి చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎవరిని ముఖ్యమంత్రిని చేయాలంటే ఒక రేవంత్ రెడ్డిని ఒక జానారెడ్డిని ఒక కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఇలా రెడ్లకు చేయాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ 42 సీట్లు రెడ్లకు ఇచ్చిందని, వెలమలకు 11 సీట్లు ఇచ్చారని, 23 సీట్లు బీసీలకు ఇచ్చారన్నారు. తెలంగాణ ఏమైనా వెలమల జాగీరా... లేక రెడ్ల జాగీరా... అని ప్రశ్నించారు. మీరు మాత్రమే తెలంగాణ కోసం కొట్లాడారా ఇంకెవరూ కొట్లాడలేదా అంటూ ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలారా తెలంగాణలో ఉన్న 93% ఉన్న సామాజిక వర్గ ప్రజలు ముఖ్యమంత్రికి అవకాశం ఇచ్చారని, కానీ 0.1శాతం మాత్రమే వెలమలు ఉన్నారు. అంబెద్కర్ ఆలోచనల్లో భాగంగా మేము వచ్చామని బీజేపీ సామాజిక వర్గాలలో భాగంగా బీసీలకు అవకాశం ఇస్తామంటున్నారని తెలిపారు. బీసీలకు 22 సీట్లు మాత్రమే బీఆర్ఎస్ ఇచ్చిందని, 23 సీట్లకు కాంగ్రెస్ పరిమితం చేశారన్నారు. కానీ బీజేపీ బీసీలకు 40 సీట్లకు పైగా ఇచ్చిందన్నారు. 52 శాతం ఉన్న బీసీలలో ముగ్గురు మాత్రమే బీసీలు మంత్రులుగా ఉన్నారని ఇదేనా సామాజిక న్యాయమని ప్రశ్నించారు. తెలంగాణ లో.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, డబుల్ బెదరూమ్స్ ఇవ్వలేదని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారాలు ఇవ్వలేదని మొత్తం మీద గజ్వేల్ లో బాధితులు లేని ఇల్లు లేదన్నారు. బీజేపీని గెలిపిస్తే బీసీలు ముఖ్యమంత్రి అవుతారని, మన దేశానికి బీసీ ప్రధాన మంత్రి అయితరు కానీ, బీసీ ముఖ్యమంత్రి కావొద్దా అని ప్రశ్నించారు. ఈటెల బీజేపీ కింగ్ మేకర్ అయితడని, ఈటెలను గెలిపిస్తే ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని మేము పూర్తిగా ఈటెల రాజేందర్ కి మద్దతు ఇస్తున్నామన్నారు. ఈటెలను గెలిపిస్తే ఇదే గజ్వేల్ నుండి ముఖ్యమంత్రి అవుతాడని గజ్వేల్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గజ్వేల్ ప్రజలు తలచుకుంటే ఈ నియంతను, ఈ మోసగాన్ని ఓడించగలరని అన్నారు. మేము సామాజిక తెలంగాణ కోసం కొట్లాడినమని, కేసీఆర్ కి వ్యతిరేకంగా కొట్లాడినమని, బీసీని ముఖ్యమంత్రిని చేయడమే మా లక్ష్యమన్నారు. బీసీని గెలిపించండని, రెడ్లు వెలమలను ఓడించండని పిలుపునిచ్చారు.

# కుటుంబ పాలనతో...
# కారు చీకట్లు..!

*మొదటిపేజీ తరువాయి...*

దుబ్బాక /మిర్ దొడ్డి సూర్య మేజర్ న్యూస్: తొమ్మిదిన్న రెండ్లలో ఈ కుటుంబ పార్టీ పాలనలో ఏ నీళ్ళు నిధులు నియామకాల కోసం తెలంగాణా రాష్ట్రం సాదించుకొన్నమో అవన్నీ నిర్వీర్యం అయ్యాయి అని గొసమహల్ ఎమ్మెల్యే అభ్యర్థి రజసింగ్ అన్నారు సోమవారం రాత్రి మిర్ దొడ్డి మండల కేంద్రం లో రోడ్ షోలో మాట్లాడాతూ గ్రూప్ 1పరీక్ష లీకేజీ నియామకాలు జరపక నిరుద్యోగులకు కెసిఆర్ 30లక్షల కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేచారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రం ఏర్పడే నాటికి 369కోట్ల రెవెన్యూ మిగులుతో ఉన్న తెలంగాణా రాష్ట్రం అసమర్థ పాలన తో 5లాక్షల కోట్ల రూపాయల అప్పుల ఉబిలో కూరుకుపోయిందని తెలిపారు.దళితులకు ఇస్తామన్న ముడేకారాలభూమి దళిత బందు ఇచ్చారా అని ప్రశ్నించారు.

బి జె పి పార్టీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావుకు మద్దతుగా మాట్లాడారు. బి జె పి పార్టీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు కు మీ అమూల్యమైన ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.కెసిఆర్ ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీలు జుట్టా మాటలతో ఈ ప్రాంత రైతులకు ప్రజలను ఎంతో అన్యాయం జరిగింది అని అన్నారు.తెలంగాణా రాష్ట్రం కేంద్ర నిధులతోనే అభివృద్ధి చెందిందని అన్నారు.అనంతరం అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ నేను దుబ్బాక నివసినని బి జె పి పార్టీ అంటే

సమాధానం చెప్పుమిర్ దొడ్డి అన్నారు.మిర్ దొడ్డి కి నిధులు రాలేదంటే హరీష రావు అన్యాయం చేశారు.మిర్ దొడ్డి లో పంచాయతీ సిసి రోడ్ పాలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు ఎంపిపి భవనం ఏర్పాటుచేసిన మన్నారు.దుబ్బాక కు బి జె పి పార్టీ అభ్యర్థి కి నిదులు ఎందుకు ఇ వ్వలెద్దన్నారు అని ప్రశ్నించారు.జై తెలంగాణా అన్నది నేనన్నారు.దళిత ముఖ్యమంత్రి నీ చేశాడా అన్నారు.జూట మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి సిద్దిపేటలో పబ్బులు కావాలట.ఎక్కడ దళిత బందు ఇచ్చారా. ఇక్కడ దళితులు లేరా.కెసిఆర్ కేటీఆర్ మిర్ దొడ్డి కి వచ్చారా.ఒక్కనే వచ్చా ఒక్కన్ పోత నేను రైతుల కోసం పోరాడుతున్న వ్యక్తిని అన్నారు.కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షలు దేవరాజ్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కుట్రతోనే...
# రాష్ట్రంలో రైతుబంధు నిలుపుదల



*మొదటిపేజీ తరువాయి...*

ఝురాసంగం,మేజర్ న్యూస్: రైతుల పట్ల కనీస కనికరం లేని కాంగ్రెస్ పార్టీ కుట్రతో ఫిర్యాదు చేసి రైతుబంధును పంపిణీ చేయకుండా ఈసీకి ఫిర్యాదు చేసి నిలుపుదల చేయించిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల చేతికి వచ్చిన ముద్దను లాగుకొని కాంగ్రెస్ తమ నిజ స్వరూపం ఏమిటో నిరూపించుకుందని దీనిని తెలంగాణ రైతులు గమనించాలని మంత్రి సూచించారు. సోమవారం ఝురాసంగంలో రోడ్ షో నిర్వహించిన తర్వాత జరిగిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వచ్చే నెల3 రైతుబంధు పంపిణీ చేపడతామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. రైతుబంధు పంపిణీ నిలుపుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల క్యాంపెయిన్ చైర్మన్ నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేయడంపై ఆయన మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు గ్యారెంటీ లను చూసి కాంగ్రెస్ నమ్మి ఓట్లు వేసిన ప్రజానీకానికి ఆ పార్టీ నట్టేట ముంచిందని, ఏదో గాలివీస్తుందని తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పగటి కలలు కంటుందని అది ఇక్కడ జరిగే పని కాదని ఆయన తెలిపారు. కర్ణాటకలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రజలకు హామీ ఇచ్చి వాటిని అమలు చేయకుండా పత్తా లేకుండా పోయారని ఎన్నికల తర్వాత ఇక్కడ కూడా వారు కనిపించకుండా పోతారని అన్నారు. కర్ణాటక మాదిరిగా ఐదు గంటల కరెంటు కావాలో 24 గంటల కరెంటు కావాలో ప్రజలు తెలుసుకోవాలని ఎలాంటి రిస్క్ తీసుకోకుండా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను వేడుకున్నారు. తాము తెచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల సంక్షేమం కోసం తూచా తప్పకుండా అమలు చేస్తామని మంత్రి వివరించారు. కెసిఆర్ ఎప్పుడు కూడా ఓట్ల కోసం పథకాలను ప్రవేశపెట్టరనీ ప్రజల సంక్షేమమే తమ పార్టీ ధ్యేయమన్నారు.జహీరాబాద్ ఎమ్మెల్యేగా మాణిక్ రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని,ఝురాసంగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జహీరాబాద్ నియోజకవర్గంలో మరో ఆరు వేల డబుల్ బెడ్ రూమ్ లు నిర్మిస్తామని ఆయన తెలిపారు. సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని దీనితో నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందజేస్తామన్నారు. ఇవే కాకుండా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉండి బాధ్యతతో పనిచేస్తామన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సౌమ్యుడు స్థానికుడని, ఎక్కడినుండో వచ్చిన అభ్యర్థికి కాకుండా మాణిక్ రావును అందరు దీవించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ స్థానికేతరుడైన వికారాబాద్ కు చెందిన చంద్రశేఖర్ కు పోటీలో నిలిపిందని ఇక్కడ అర్హత గల నాయకులు లేరా అని ప్రశ్నించారు. చంద్రశేఖర్ పై ఇప్పటికే పలు రకాల కేసులు ఉన్నాయని ఆయనతో అందరూ జాగ్రత్తగా ఉండి ఆయనకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, నాయకులు వెంకటేశం,సంతోష్ పాటిల్,నరేష్ ,విజేందర్ రెడ్డి తదితరులు మాట్లాడగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం జహీరాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ దేవి ప్రసాద్ ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేతకిలో మంత్రి పూజలు

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝురాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది మంత్రికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.తదనంతరం మంత్రికి మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు.

# ప్రజల వద్దకే పాలన తెస్తా..!

బిజెపి గజ్వేల్ అభ్యర్థి ఈటల రాజేందర్ టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన విద్య, వైద్యం, ప్రథమ స్థానంలో పెట్టలేదు ఇప్పుడు కేసీఆర్ ను తిడుతున్నావ్ ఇప్పుడు భారత ప్రధానమంత్రిని తిట్టావని గ్యారంటీ ఏది?

**ఇండిపెండెంట్ గజ్వేల్ నియోజకవర్గం అభ్యర్థి బిక్క సాధేశ్ యాపిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి**



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఇండిపెండెంట్ అభ్యర్థి మున్సిపాలిటీలోని ప్రచారం నిర్వహించారు, గజ్వేల్ నియోజకవర్గం నుంచి యాపిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి పేర్కొన్నారు, ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో గత తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా పనిచేసే విద్యను వైద్యాన్ని ప్రథమ స్థానంలో పెట్టని మంత్రి ఇప్పుడు ప్రజలను పట్టించుకోని నాయకుడు ఇప్పుడు ప్రజలతోనే కలిసి ఉండడానికి గ్యారెంటీ ఏంటి ప్రజలు తెలివంతులు నువ్వు ఏ పార్టీలో పోతే ఆ పార్టీల నిన్ను నమ్మే స్థితిలో లేరు అన్నారు, ప్రతి సంవత్సరం పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలు వేయించడం కోసం పోరాటం చేస్తానని అలాగే ప్రభుత్వం విద్య వైద్య ప్రథమ స్థానాన్ని కల్పించడంలో ముందంజలో ఉంటానని ప్రజాస్వామ్యంలో భవిష్యత్తు మార్పు కోసమే నేను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గత 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వాల్లో విద్య వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించారని పేర్కొన్నారు, కెసిఆర్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఒకరిపై ఒకరు పోటీ చేసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని పేద ప్రజలను పేదల భూములు గుంజుకొని భూములను వ్యాపారస్తులకు అమ్మి వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం తెలిపారు.

# మల్లికార్జున స్వామి ఆలయంలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శివాలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లికార్జున స్వామి ఆలయంలో బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు.ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయ బావుటా ఎగురవేయాలని కోరుకున్నట్లు తెలిపారు.మున్సిపల్ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, యువత నాయకులు మోహన్ రెడ్డి, రవి , వి.ప్రవీణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు

# తూప్రాన్‌లో భారీ మెజార్టీతోని కేసీఆర్ గెలుపు

- గజ్వేల్ అభ్యర్థిని కెసిఆర్ లక్ష మెజార్టీతోని గెలుపు
- తూప్రాన్ మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు హైమద్
- మున్సిపాలిటీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ బురాన్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని తూప్రాన్ మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు హైమద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలోని కెసిఆర్ అని పేర్కొన్నారు, అలాగే పేద కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీలకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి రంజాన్ కు బట్టలు రైతుబంధు రైతు బీమా పింఛన్లు అనేక రకరకాల సంక్షేమ పథకాలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టి గజ్వేల్ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ కెసిఆర్ గెలిపిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# దత్తత గ్రామాల్లో సైతం అభివృద్ధి శూన్యం

- పద్మను ఇంటికి పంపాలి
- మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ మేజర్ న్యూస్; కేసీఆర్ ప్రభుత్వం మన బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చారా కేసీఆర్ కుటుంబానికే నాలుగు ఉద్యోగాలు వచ్చాయని పదేళ్ల పాటు బీఆర్ఎస్ కు అవకాశం ఇస్తే ఏం అభివృద్ధి చేశారని ఈ సారి మెదక్ లో మార్పు కావాలి అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ మండల పరిధిలోని పాతూర్, తండాలు, తిమ్మనగర్, రాయిన్ పల్లి, మల్కాపూర్ తండా, మక్తభూపతి పూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూమెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మండలంలోని పలు గ్రామాలను దత్తత తీసుకుందని, ఆమె దత్తత తీసుకున్న గ్రామాల్లో సైతం అభివృద్ధి శూన్యమని మైనంపల్లి రోహిత్ ఆరోపించారు. చివరికి డప్పుల్లో సైతం కమీషన్లు తీసుకున్నారని, ఎన్నడూ మెదక్ రాని సీఎం కేసీఆర్ మేమంటే భయం వేసే రెండుసార్లు మెదక్ వచ్చాడని రోహిత్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలన మొత్తం కమీషన్ల పాలనే సాగిందని, ప్రజల దోచుకొని దాచుకొని బొర్రలు పెంచారని మండిపడ్డారు. మన ఎమ్మెల్యే పద్మా రెడ్డి భర్త దేవేందర్ రెడ్డి ఏడుపాయల అమ్మవారి సొమ్మును సైతం వదల్లేదని ఆరోపించారు. పక్కనున్న సిద్దిపేట ఎలా ఉంది.మన మెదక్ ఎలా ఉందో ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ గెలుపు ఎంతో దూరంలో లేదని ఇక పద్మ ఇంటిబాట పట్టక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎకరాకు రైతుబంధు రూ. 15 వేలు అందించడమే కాకుండా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు గట్టాగౌడ్, ఎంపీటీసీలు శ్రీహరి, ప్రభాకర్, సిద్దాగౌడ్ యూత్ అధ్యక్షుడు రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ మోల్సాబ్, నాయకులు నాగరాజు, తుల్యా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు**

**మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ చౌదరి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాని మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం సౌమ్యుడు ప్రతిభావంతుడైన డా. మైనంపల్లి రోహిత్ రావు ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపిందని తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించి మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలందరికీ రూ.500లకే సిలిండర్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఏడాదికి రూ 15 వేలు అందజేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## నర్సాపూర్ కు విచ్చేయుచున్న మల్లికార్జున్ ఖర్గేగారి ఆత్మీయ సమ్మేళన సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొల్చారం. సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి నర్సాపూర్లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేయుచున్న మల్లికార్జున్ ఖర్గే సభకు మండలం నుండి వెయ్యి మంది తరలి వెళ్లారు, కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, జయరాం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చౌరీ గారి మధు, గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, గోండ కృష్ణ, బాలరాజ్, అక్రమ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# మనమంతా ఒకే కుటుంబం...
# మిరే మా బలం... బలగం..!

**-మా కంటే ఎక్కువ సిద్దిపేట ప్రజల పైనే హరీశ్ ద్యాస....**

**- మంత్రి హరీశ్ రావు భార్య శ్రీనిత**



సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: మనమంతా ఒకే కుటుంబం అని మిరే మా బలం బలగం అని తమ పై కంటే ఎక్కువ ప్రేమ సిద్దిపేట ప్రజలపైనే, హరీష్ రావు ద్యాస ఉంటుందని ఆయన భార్య శ్రీనిత రావు అన్నారు. సోమవారం ఆమె నారాయణరావుపేట మండల కేంద్రంతోపాటు, గుర్రాల గొంది,జక్కాపూర్ గ్రామాలలో, సిద్దిపేట పట్టణంలో మంత్రి హరీశ్ రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ కొత్త ఆలోచన కాని... కొత్త పని కాని తెల్సిన వెంటనే సిద్దిపేటలో చేసుకోవాలి అని, అలోచించే నాయకుడు హరీశ్ రావు అన్నారు. ఎల్లప్పుడూ హరీశ్ అన్న ఇక్కడ ఉంటాడు... ఎన్నికలప్పుడు మెము హరీష్ అన్న అండగా ఉంటామని సిద్దిపేట ప్రజలంత చెప్పడం చాలా సంతోషం గా ఉందని, తెలంగాణ రావడం వల్లనే నీళ్లు.. నిధులు వచ్చాయని, పంటలు పండుతున్నాయి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హరిశ్ రావు కు లక్షా యాభై వేల మెజారిటీ ఇవ్వాలని కోరారు. ...

## యువత... మహిళల సెల్ఫీ జోష్...
## ప్రజల తో మమైకం... ఆత్మీయత

నారాయణ రావు పేట మండలం లో ఎన్నికల ప్రచారం లో మహిళలు, యువతి లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భార్య శ్రీనిత రావు తో సెల్ఫీ లు దిగుతూ సందడి చేశారు. మాటిండ్ల.. మల్యాల, గోపులాపూర్ గ్రామాలలో మంగళ హరతులు, పూల వర్షం తో ఘన స్వాగతం పలికారు... శ్రీనిత వారి లో కలుస్తూ... ఆత్మీయంగ పలకరించారు.. బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ లో చేసిన అభివృద్ధి వివరించారు. అంతకుముందు రూరల్ మండల పరిధిలోని పుల్లూరు బండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతంలో మంత్రి భార్య శ్రీనిత రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# బీఆర్ఎస్ బిజెపిలను ఓడించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు.
- ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం విద్య నిర్లక్ష్యం చేసిందని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిద్దిపేట కో కన్వీనర్ సత్తయ్య ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపీ జెఏసి కన్వీనర్ కూరపాటి వెంకట్ నారాయణ, కో కన్వీనర్ రవిచంద్ర, ప్రొఫెసర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ..మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ నిరంకుశ పాలనలో ఇరుక్కుపోయిందన్నారు. అభివృద్ధి కావాలన్నా ప్రజలు బాగుపడాలన్న మార్పు రావాల్సిందేనని అన్నారు. అహంకార పూరిత దొరల నిరంకుశ పాలనలో ఇరుకతెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కూరపాటి వెంకటరమణ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు దోపిడీకి గురయ్యారని, మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి, ఈ ఎన్నికల్లో కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని 100 మీటర్ల లోతున బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ నాయకులు లక్షల ఎకరాల భూమిని దోచుకున్నారని, రాష్ట్ర బడ్జెట్లో సైతం లక్షల కోట్లను కొల్లగొట్టారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కొట్లాడి సాధించిన విద్యా సంస్థలను కేసీఆర్ ప్రభుత్వం మూసివేస్తుందని, ఎందుకు పనికి రాకుండా చేస్తుందని, ఆసరా పెన్షన్లు, తదితర స్కీములను ఇస్తూ ప్రజలను మందు కు బానిసలుగా చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలను మూసివేస్తూ, 60 వేల బెల్టు షాపులను ఓపెన్ చేయించిందని అన్నారు. కెసిఆర్ కుటుంబ దోపిడీకి అణిచివేతకు గురైన ప్రజలు వారి పార్టీని బంగాళాఖాతంలో వేయడానికి సిద్ధంగా ఉన్నారని, కల్వకుంట్ల కుటుంబ సభ్యులు ప్రగతి భవన్ ను కాళీ చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. బీఅర్ఎస్ దొరలు సిద్దిపేట, సిరిసిల్లలో చాలామందిని తమ బానిసలుగా చేసుకొని పాలన సాగిస్తున్నారని, కానీ సిద్దిపేట దొరల రాజ్యం కాదని ఇక్కడి ప్రజలు నిరూపిస్తారని, వారంతా మార్పు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆయనను కలిసి మూడు ముఖ్య సమస్యలపై చర్చించామని, విద్యాసంస్థలు మహిళలపై జరిగిన ఆర్థిక విధానాలు తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు. జేఏసీ తరపున అన్ని జిల్లాల్లో సదస్సులు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .కమిటీ సభ్యులతో కలిసి ఇటీవలే రాహుల్ గాంధీని కలిసిన నేపథ్యంలో ఆయనతో మూడు ముఖ్యమైన విషయాలను చర్చించినట్లు తెలిపారు. 35 సంవత్సరాలుగా అమలు చేస్తున్న ఆర్థిక విధానాల వల్ల చాలా సమస్యలు ఏర్పడ్డాయని డబ్బంతా ఒక వర్గం వైపే వెళ్ళిపోయిందని ప్రజలపై అది తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. తద్వారా నిరుద్యోగము పెరిగిందన్నారు.విద్యాసంస్థలను బాగు చేయాలని మరో సూచన చేశామని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందించాలని సూచించామని, ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. కేవలం ప్రైవేటు యూనివర్సిటీలో చదివిన వారికి మాత్రమే ఉద్యోగాలు వస్తున్నాయని గవర్నమెంట్ విద్యాసంస్థల్లో చదువుకున్న వారు లక్షల మంది ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటూ రోడ్లపై తిరుగుతున్నారని అందుకే మార్కెట్కు అనుగుణంగా అవసరమైన విద్యను నేర్పించాలని సూచించినట్లు తెలిపారు మహిళలపై జరిగే అగాయిత్యాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన పలు సూచనలను రాహుల్ గాంధీకి సూచించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ దోపిడీకి జరుగుతున్నదని తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో వచ్చిన ప్రజాభిప్రాయానికి భిన్నంగా వెళ్తే ప్రశ్నించే ప్రజలకు కావలసిన ప్రజాస్వామిక పాలన నెలకొల్పాలని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యూనివర్సిటీలోను, స్కూళ్లలోనూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా కేసీఆర్. ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కుటుంబ పాలన రాకుండా చూడాలని అన్నారు. బీ ఆర్ ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. టీపి జెఏసి కో కన్వీనర్, ప్రొఫెసర్ రవిచంద్ర మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తమ మేనిఫెస్టోను కచ్చితంగా అమలు చేసే విధంగా మనమంతా ప్రజల గొంతుకై ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. మేనిఫెస్టోకు సంబంధం లేకుండా ప్రస్తుత ప్రభుత్వము ప్రజాభిప్రాయనికి భిన్నంగా కొనసాగుతుందని విమర్శించారు. ప్రజా సంఘాను, మేధావులను అణిచి వేస్తుందన్నారు. పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా మార్చుతుందన్నారు. ప్రజలను భయపెట్టి మభ్యపెట్టి మాకు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని చెప్పి అబద్ధాలతో అధికారంలోకి రావాలని చూస్తుందని, బీ ఆర్ ఎస్, బిజెపిలు రెండు కూడా అంతర్గత అవగాహనతో ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలు ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయంగా ఏ పార్టీ తెలుసు కాబట్టి ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా తమ ఓటు వేసి ప్రజలందరూ కోరుకున్న రాబోయే పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత ఓటర్ పై ఉందన్నారు. టిఆర్ఎస్ బిజెపిలను బిజెపిలకు తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ కాబట్టి తన ఓటును ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా స్వామ్య యుతంగా తమ భావాలను చెప్పుకోవాలంటే బీ ఆర్ ఎస్ బిజెపి లకు తగిన బుద్ధి చెప్పి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ను తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ వీరన్న మాట్లాడుతూ ..మాట్లాడితే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆకాంక్షలకు నీళ్లు, నిధులు, నియామకాలను గాలికి వదిలి కులాలవారీగా సమాజాన్ని విభజించి తాయిళాలతో గ్రామ ప్రజల్లో విషతుల్యాన్ని పెంచి పోషిస్తున్నరని అన్నారు. పసిపిల్లలు ,మహిళలపై అత్యాచారాలు, పట్టపగలే హత్యలు జరిగినను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కనీసం సమీక్షలు నిర్వహించకుండా విద్యా వైద్యాన్ని ప్రైవేటు కార్పొరేట్ సంస్థల కబంధహాస్థాలలో బందీ చేసిందన్నారు. గిరిజన ప్రజల్లో అసహనానికి పెంచి పోషిస్తూ నియామకాలు లేకుండా పిజీ పి హెడి చేసిన వారిని ఉపాధి హామీ కూలీలుగా మార్చిన ఈ టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాల్సిన తరణం. 30వ తేదీ జరిగే ఎన్నికల్లో ఈ పవిత్రమైన ఓటుతో చక్కటి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్, బిజెపిలను ఓడించాలని కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సత్తయ్య, జె శ్రీనివాస్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, బిక్షపతి, రవీందర్, బన్సిలాల్ తదితరులు ప్రసంగించగా, నర్సింలు చంద్రమౌళి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ముమ్మరంగా ప్రచారం

కొల్చారం సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కొల్చారం గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో సోమవారం నాడు బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపిపి కోరబోయిన మంజుల కాశీనాథ్, కరెంటు ఉమా రాజా గౌడ్, నింగోల చెన్నయ్య, ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా,మమ్మద్,సంజీవులు, ఎంపిటిసి అరుణకృష్ణ గౌడ్, చిన్న రాములు, చౌరిగారిఅంజయ్య, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు,



# మరింత అభివృద్ధి కోసం మూడోసారి గెలిపించండి

### : బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలంటే తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి కోరారు సోమవారం మెదక్ పట్టణంలోని 12వ వార్డు లో గల రసీదు కాలనీ పిల్లి కొట్టాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద ఏర్పాటుచేసిన దర్గా గుడి ఇతర మతాల సంప్రదాయాల ప్రకారం ప్రార్ధనలను ఆమె నిర్వహించారు సకలజనుల అభివృద్ధి కోసం బి ఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు గత రెండు పర్యాయాలుగా తాను అధికార





పార్టీ ఎమ్మెల్యేగా ఉండి అనేకమంది పేదలకు రెండు పడకగదులను పంపిణీ చేయడం జరిగిందన్నారు మరికొంతమంది అర్హులైన లబ్ధిదారులకు ఎన్నికల అనంతరం ఇండ్ల పంపిణీ ఉంటుందన్నారు మెదక్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు రహదారులు మురికి కాలువ నిర్మాణాలు చేపట్టామన్నారు పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు మెదక్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాజీ చైర్మన్ జగపతి మల్లికార్జున్ నాయకులు ఉన్నారు

# బిఆర్ఎస్ గెలుపును ఖాయం.. మెజార్టీయే లక్ష్యం

### కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు
### ఎన్నికల ప్రచారంలో తట్టు నారాయణ

జహీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగ మూడోసారి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి కావడం పక్కా.. అని బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక... కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని మల్చేల్మా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొనింటి మానిక్ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్టంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను మ్యానిఫెస్టోలో పొందుపరిచిన రైతు బంధు, పంపు ఆసరా, వృధ్యాప్య, వికలాంగుల పెన్షన్ల పెంపు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం, రూ. 5లక్షల ప్రమాద భీమా, అసైన్డ్ భూములకు పట్టాలు, ఆరోగ్య శ్రీ, రూ. 5లక్షల పరిమితి నుండి రూ. 15 లక్షల వరకు పెంచడం తదితర సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామస్తులతో కలిసి గడప గడపకు



తిరుగుతూ ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు విజేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఇస్మాయిల్, సర్పంచ్ చందర్, పార్టీ అధ్యక్షులు ఆనందం, రాంచెందర్, మండల మైనారిటీ అధ్యక్షులు వాహీద్ అలీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోయిన్, మిన్హాజ్,షాబోద్దీన్ శేఖపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే బీసీ సీఎం

### అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మ.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని పక్కా చేస్తుందని అస్సాం ముఖ్యమంత్రి హేమంత బిశ్వ శర్మ అన్నారు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెట్రోల్ ధరలు వందలోపే ఉంటాయన్నారు సోమవారం మెదక్ బిజెపి అభ్యర్థి విజయకుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం లో అస్సాం ముఖ్యమంత్రి పాల్గొన్నారు స్థానిక సీఎస్ఐ గ్రౌండ్ నుండి రామదాసు వరకు నిర్వహించి రాందాస్ ఆయన ప్రసంగించారు లోకి రాగానే బిజెపి తెలంగాణలో అధికారంలోకి రాగానే అర్హులకు నాలుగు సిలిండర్లను ఉచితంగా ఇవ్వనున్నదని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి కేవలం 2100 మాత్రమే టిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు బిజెపి అధికారంలోకి వస్తే 3100 ధాన్యానికి చెల్లిస్తామని ఆయన తెలిపారు రాష్ట్రంలో పెట్రోల్ ధర లీటర్కు 110



రూపాయలు ఉందన్నారు అస్సాంలో 12 రూపాయలు తక్కువగా ఉందని తెలిపారు అధికారంలోకి రాగానే తెలంగాణలో సైతం పెట్రోల్ ధరను 100 లోపు ఉండేలా చూస్తామన్నారు అస్సాం లో కామాఖ్య మాత మందిరం ఉందన్నారు తెలంగాణ మెదక్లో వనదుర్గ మాత ఉందన్నారు బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వనదుర్గా మాత దర్శనానికి ఆయన రానున్నట్లు తెలిపారు మెదక్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు

# ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

### 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లను ప్రసారం చేయడం నిషేధం : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 29, 30 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. ఈ నెల 29,30 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.అదే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 28 సాయంత్రం 5:00 గంటల నుండి 30 నవంబర్,5:00 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ ఎం ఎస్ లు ( సంక్షిప్త సందేశాలు) ప్రసారం చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మళ్ళీ భిఆర్ఎస్‌లోకి గ్రామ అధ్యక్షులు : బాంచ వీరేశం



కొల్చారం సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వరిగుంతం గ్రామా భిఆర్ఎస్ అధ్యక్షులు. బాంచ వీరేశం.. కాంగ్రెస్ పార్టీలోకి. బలవంతంగా చేర్పించి కోవడంతో... గ్రామ సీనియర్ నాయకులు. జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్. పార్టీ తాము ఎప్పుడు అండగా ఉంటామని చెప్పి. సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో. బాంచ వీరేశమును.. పార్టీ కండువా కప్పి. చేర్చుకున్నారు.. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు శ్రీధర్ గౌడ్. చందర్ నాయక్ లు మాట్లాడుతూ.. తమపార్టీకి చెందిన నాయకులను కార్యకర్తలను. ప్రలోభ పెడితే ఊరుకునేది లేదని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. సునీత లక్ష్మారెడ్డి.. శాసనసభ్యులు మదన్ రెడ్డి.. మండలాన్ని నియోజకవర్గాన్ని.. అనేక అభివృద్ధి పనులు చేశారని.. బలవంతం చేస్తూ.. మోసం చేస్తే సహించేది లేదని. వారన్నారు..నర్సాపూర్ గడ్డపై కచ్చితంగా గులాబీ జెండా ఎగరవేస్తామని. ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. గౌడ సంఘం నాయకులు శేఖర్ గౌడ్. రాజు గోపాల్. రత్నం. నయీమ్ భాష. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామంలో మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,నాయకులు గూడెల్లి లక్ష్మన్,గూడెల్లి ఐలయ్య,మంకాలి బాబు,బోనాల కొమురయ్య,దేవా కేశవరెడ్డి,జాల సంపత్ రెడ్డి,హన్మండ్ల కిష్టారెడ్డి, పైడి కనకయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న చలో ఢిల్లీ

- అంబేద్కర్ చూపిన బాటలో దేశం నడుస్తుంది
- ఎస్సీ సబ్ ప్లాన్ తో దళితులు అభివృద్ధి
- తెలంగాణ దళితులు దేశానికి ఆదర్శం
- దళిత బంధు తో దళిత జీవితాలు మారుతున్నాయి
- ఐడిజే ఎన్ కార్యక్రమంలో పాల్గొన్న మాల్లేపల్లి లక్ష్మయ్య



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: అంబేద్కర్ చూపిన బాటలో దేశం నడుస్తుందని ఐ డి జే ఎన్ వ్యవస్థాపకులు మాలేపల్లి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిడబ్ల్యూజేఎస్ (ఐడిజెఎన్) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యా ద్వారానే రాజ్యాధికారం సాధించవచ్చుని, దీనికోసం దళితులు చైతన్యవంతమై ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలన్నారు. గ్రామాలలో ఉన్న వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి విద్యావంతులై ఉండాలన్నారు. అంబేద్కర్ ఏమి కోరుకున్నాడో అది చట్టబద్ధం కావాలని, అదే ఇప్పుడు అమలవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, దీంట్లో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలను వెయ్యికి పైగా ఏర్పాటు చేసి అన్ని వర్గాలు విద్యను అందుకునేలా అవకాశం కల్పించిందన్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాలలో 20 నుంచి 60 మాత్రమే గురుకుల పాఠశాలలు ఉండడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నారు. భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో ఇలాంటి పరిస్థితులు లేవని తెలిపారు. దేశంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు ఖజానా ఖర్చు చేయకుండా అభివృద్ధి పేరుతో నాయకులు లూటీ చేస్తున్నారని తెలిపారు. దళితులకు విద్య మౌలిక సదుపాయాలు అందకుండా చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎక్కువ విషయాలు తెలిస్తే ప్రభుత్వాలు జాగ్రత్త పడతాయని దాని ద్వారా ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనికోసం బహుజన వర్గాలు అందరూ విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా అవార్డులో పొందుతున్నాయి అంటే దానికి దళితులకు కృషి ఎంతో ఉందని తెలిపారు. యువకులు విద్యతో పాటు, పనిని సృష్టించుకుని స్వయం ఉపాధి పొంది ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. జర్నలిస్టులో ఉద్యోగస్తులు విద్యావంతులు జర్నలిస్టులో ఉపాధ్యాయులు దళిత సంఘం నాయకులు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. డిసెంబర్ 4వ తేదీన ఢిల్లీలో జరగబోయే నేషనల్ దళిత్ సమ్మిట్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిడబ్ల్యూజేఎస్ అధ్యక్షులు జంగం రాజలింగం, ప్రధాన మంద జనార్ధన్, కోశాధికారి దాసరి చంద్రం, సభ్యులు ఎల్లం అడ్వకేట్ పత్రి ప్రకాష్, కనకయ్య, సిద్దిపేట డివిజన్ కోశాధికారి ఎర్ర నరసింహ, మద్దూరి రాజు, ఉపాధ్యాయుడు ఆశ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో అభిమానాన్ని చాటిన వృద్ధుడు



సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన కంచం చంద్రం అనే వృద్ధుడు వినూత్న రీతిలో హరీష్ రావుకు మద్దతుగా అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రతిరోజు తన సొంత ఎక్సెల్ వాహనంపై తానే పెట్రోల్ పోసుకొని మరి ఊరూరా తిరుగుతూ మంత్రి హరీష్ రావు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నాడు. అందులో భాగంగా సోమవారం శంకర్ నగర్ గ్రామంలో ప్రచారం చేస్తుండగా సూర్య కెమెరాకు చిక్కాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజా భాగ్యలక్ష్మి బాలయ్య మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు కు లక్ష యాభై వేల మెజారిటీ సాధించే దిశగా కృషి చేస్తున్న చంద్రమును అభినందించారు. తమ గ్రామం నుండి ఒక్క ఓటు కూడా ఇతర ఏ అభ్యర్థికి పోకుండా అన్ని ఓట్లు హరీష్ రావు కే వేసేలా కృషి చేస్తానన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా 3001 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది

- జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా లోని రెండు నియోజకవర్గాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది 3001 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారని శనివారం జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిలా సమీకృత కలెక్టరేట్ సముదాయములో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 241 , స్థానిక డిగ్రీ కళాశాల లో 411 , మెదక్ ఆర్ డి ఓ కార్యాలయములో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో 133, నర్సాపూర్ ఆర్డీ ఓ కార్యాలయము లో 155 , ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో 490 మంది ఎన్నికలసిబ్బంధి తమ ఓటు ను వినియోగించుకున్నారని తెలిపారు. నిన్నటి వరకు జిల్లా వ్యాప్తంగా రెండు నియోజకవర్గాలలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ లో 1571 మంది ఓటర్లు వారి ఓటు హక్కు ను వినియోగించుకున్నారని ఈ రోజు 1430 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు మొత్తంగా జిల్లా లో శనివారం వరకు ఎన్నికలవిధులు నిర్వహిస్తున్న 3001 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. ఎన్నికలవిధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ కారణాలతో తమ ఓటును వినియోగించు కోలేని సిబ్బంది కి ఓటు వేసు కునే అవకాశం పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.

# భాస్కర్ రెడ్డి పార్టీ మార్పుతో బలహీనపడ్డ బారాస

కొండాపూర్ మేజర్ న్యూస్:- ఎంపీటీసీల పోరం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి కొన్ని రోజుల క్రితం బారాస నుండి కాంగ్రెస్ లో చేరారు. ఆయన చేరికతో మల్కాపూర్ గ్రామపంచాయతీ తో పాటు మున్సిపాలిటీ 13వ వార్డు బారాస పార్టీ బలహీనపడింది. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయన ఎంపిక చేసిన అభ్యర్థికి పార్టీ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా నిలబెట్టి గెలిపించిన సత్తా భాస్కర్ రెడ్డి కి ఉంది. మల్కాపూర్ కొండాపూర్ సంగారెడ్డి ప్రాంతాలలో ఆయనకున్న పరిచయాలతో సుమారు 5000 ఓట్ల వరకు ప్రభావితం చేయగలిగే రాజకీయ చాణిక్యుడు. టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ మనోజ్ రెడ్డి వారి తమ్ముళ్లు విష్ణువర్ధన్ రెడ్డి భాస్కర్ రెడ్డి లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ వస్తుందని భావన ప్రజల్లో కల్పించారు. కొండాపూర్ మండలంలో ప్రజా ప్రతినిధులు నాయకులంతా టిఆర్ఎస్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కొద్ది మంది ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ వీరి రాకతో కాంగ్రెస్ పార్టీ బలపడింది. కొండాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదా లేదా అనే స్థాయి నుండి మెజార్టీ ఇచ్చే దిశగా కాంగ్రెస్ పార్టీ బలపడిందని. కాంగ్రెస్ పార్టీలో పాతవారు కొత్తవారు అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేస్తూ బీఆర్ఎస్ కు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరి ముగ్గురికి ఆర్థిక బలం అంగ బలం రాజకీయ అనుభవం ఉండడంతో కాంగ్రెస్ పార్టీ లో జోష్ నింపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. శ్రీకాంత్ రెడ్డి కి మనోజ్ రెడ్డి కి కొండాపూర్ మండలం తో పాటు సంగారెడ్డి పట్టణంలో కూడా రాజకీయ పలుకుబడి వారికున్న పరిచయాలతో యువతను సత్తా వారికి ఉంది. ఏది ఏమైనప్పటికీ వీరి పార్టీ ఫిరాయింపుతో సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి అడ్డా అనే మాటకు నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా పని , పనిచేస్తున్నారని గ్రామాల్లో చర్చ నడుస్తుంది.

# గెలుపే లక్ష్యంగా గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమమిడీ రాజు ప్రచారం సోమవారం నాడు వీరబద్రునిపల్లి,మల్కాపూర్, గుంతపల్లి కందిగ్రామాలలో సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మహిళామణులు మంగళహరతులతో విజయతీలకం దిద్దారు.భారీ ఎత్తున్న డప్పు వాయిధ్యాల మధ్యన ఘన స్వాగతం పలికారు.తదనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో గ్రామాలకు వస్తున్న నిధుల గురించి వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడవాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని సంగారెడ్డిలో గతంలో ఉన్న నాయకులకు ఇద్దరికి అవకాశం ఇచ్చారు. కానీ అభివృద్ధి శూన్యం మీ రోడ్ల దుస్థితి చూసారా మొత్తం గుంతలే ఈసారి నాకు ఈ సారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ గెలిపించండని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతుందని బడుగుబలహీనవర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నటువంటి బీజేపీని గెలిపించవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలు రెండు ఒకటేనని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిల్లో లేరని పేర్కొన్నారు.. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ ,మహారాష్ట్ర ఇిఇ చైర్మన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ప్రణిత మెదక్ పార్లమెంటు సభ్యులు కోపూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, త్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సీనియర్ నాయకులు పోల వెంకట్, ఓ బీ సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సారా కృష్ణ, గీతా సెల్ అధ్యక్షులు కో –ఆప్షన్ మెంబెర్ స్వరూప,కృష్ణ గౌడ్ , మండల అధ్యక్షులు అంబదాస్, కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి కుమార్ , కంది మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి బీజేపీ నాయకులు గుండు వెంకన్న కంది మల్లేష్,చిద్రుప్ప మహేష్, ప్యాట మల్లేశం, పి యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్, రాగం అనిల్, రవికుమార్, సురేష్, రవి, శ్రీనివాస్, నందు, పరమదాసు, గుణాకర్, వెంకట్, చిన్న, సాయి, రామన్న, అంజనేలు, సురేష్, భువన్, శ్రీకాంత్, మాణిక్యం, శ్రీనివాస్, వేణు, నాగ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

-ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించిన భగీరథుడు -ఎమ్మెల్యే కాలె యాదయ్య -సభ సక్సెస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27) : 100కిలో మీటర్ల నుంచి ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించారు. 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, మహిళలు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, నీటి, కరెంట్ కోసం అష్టాకష్టాలు పడ్డారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో అభివృద్ధి చేశారని, 33జిల్లాలో కలెక్టర్ భవనాలు, రైతు సమస్యలు చర్చించడానికి రైతువేధికలు నిర్మించారని, 29 రాష్ట్రాల్లో లేని సంక్షేమాభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో చాలా మంది దళితులు ఉన్నారని, అందరికి దళితబంధు ఇవ్వాలని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. 111జీవోపై ప్రజల్లో ఆపోహ ఉందని, దానిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఆలూరులో 1200ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, పెద్ద మంగళారంలో వెయ్యి ఎకరాలు, రంగారెడ్డి-వికారాబాద్ మధ్యలో 500ఎకరాల భూమిలో కంపెనీ ఏర్పాటు చేయాలని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్, శంకర్‌పల్లి కేసీఆర్ దయవల్ల కంపెనీలు వచ్చాయని, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. ఈ ప్రాంతంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ నగరం గండిపేట్ వరకు రావడంతో చేవెళ్ల ప్రాంతాని కూడా హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయాలని కేసీఆర్‌ను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు విజయలక్ష్మిరమణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీలు మాలతికృష్ణారెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డి, కాలె శ్రీకాంత్, కాలె జయమ్మ, గోవిందమ్మగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సీనియర్ నాయకులు దేశమల



ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు స్వప్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోలీస్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంపల్లి అనంత్‌రెడ్డి, మంగలి యాదగిరి, మద్దెల చింటూ, మద్దెల జంగయ్య,పత్తేపురం వెంకట్‌రెడ్డి, అలీబాయ్, చంద్రశేఖర్‌రెడ్డి, జహంగీర్, రమేష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు ఉన్నారు. సభ సక్సెస్....చేవెళ్లలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ సక్సెస్ కావడంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలో జోష్ నిండింది. సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు రావడంతో స్థానిక ఎమ్మెల్యే కాలెయాదయ్య ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే నాగలి అందజేశారు. పలు హామీలు ఇవ్వడంతో కార్యకర్తల్లో నూతనుత్తేజం నెలకొంది. చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు తిరుగులేదనే రీతిలో సభ సక్సెస్ అయ్యిందని ఈ సభ ద్వారా తెలంగాణ మళ్లి కేసీఆర్ ప్రభుత్వమే రాబోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. కేసీఆర్ సభకు ఎమ్మెల్యే నాయకత్వంలో భారీగా జనసమికరణను తరలించారు.

# మైసిగండిలో వైభవంగా ప్రారంభమైన జాతర బ్రహ్మోత్సవాలు

-సోమవారం నుండి డిసెంబర్ 2వరకు కొనసాగనున్న అమ్మవారి జాతర ఉత్సవాలు -రాష్ట్ర నలుమూలల నుండి తరలిరానున్న భక్తులు, సందర్శకులు

-తొలిరోజు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభహారతితో పూజలు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): రాష్ట్ర రాజధానికి అతిచేరువలో శ్రీశైలం -హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన, దక్షిణ తెలంగాణలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత ఆలయంలో సోమవారం వార్షిక జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 2వ తేది వరకు కొనసాగే జాతర ఉత్సవాలకు రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుండే కాకుండా రాష్ట్ర నలుమూలలకు చెందిన వివిధ జిల్లాల భక్తులు, ప్రజాప్రతినిధులు, సందర్శకులు వేల సంఖ్యలో హాజరుకానున్నట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం అమ్మవారికి అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభ హారతి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా 28న విశేష పూజలు, రాత్రికి పుష్పరథోత్సవం (చిన్నతేరు) కార్యక్రమాలు ఉంటాయని, 29న రాత్రికి అమ్మవారి రథోత్సవం (పెద్దతేరు) ఈనెల 30న విశేషపూజలు, అమ్మవారికి బోనాలు, బండ్లుతిప్పుట కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. అంతేగాకుండ డిసెంబర్ 1న కార్తీక దీపోత్సవం సందర్భంగా మహాలింగార్చన, పుష్పార్చన కార్యక్రమాలు ఉంటాయని, డిసెంబర్ 2న అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరణతో ఉత్సవాలు ముగుస్తాయని ఈ సందర్భంగా ఫౌండర్ ట్రస్టీ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు వివరించారు. ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని లక్ష్మిసిరోళీ, స్నేహలతలు కోరారు.

# స్వయంభూశివాలయంలో రేవంత్‌రెడ్డి కుటుంబీకుల ప్రత్యేక పూజలు

★తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆలయంలో కోటి దీపాల వెలిగింపు ★పూజల్లో పాల్గొన్న అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి దంపతులు, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27):మాడ్గుల మండలం పెద్దమాడ్గుల సమీపంలోని స్వయంభూ శివాలయంలో సోమవారం తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి కుటుంబీకులు, కాంగ్రెస్ నాయకులు, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చేపట్టిన ఈ పూజల్లో రేవంత్‌రెడ్డి అత్తామామలైన అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, పారిజాతమ్మ దంపతులతో పాటు వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి వసుంధరమ్మ దంపతులు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, రేవంత్‌మిత్రమండలి మండల అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు మొగుతాల కృష్ణయ్యలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా వారు లింగార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా స్వయంభూ శివాలయంలో భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ రావాలి

★మీ బిడ్డగా వస్తున్నా..ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి: కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మన బిడ్డల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో సోమవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఎం. శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిపి ప్రియాంక, కేశంపేట జడ్‌పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ జిల్లెల్ల బాల్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, 6 గ్యారంటీ పథకాలు అమలు, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకం అమలుచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ ప్రకటించిన తర్వాత గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉండి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు 400 రూపాయలకే ఎలా ఇవ్వగలమని చెబుతాడని ప్రశ్నించారు. బిజెపి అంటే అధిక ధరలు, పన్నులు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మకం విపరీతంగా పెరిగిపోతున్న దేశం అప్పులు ఏమి చేయలేదన్నారు. ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని వీర్లపల్లి శంకర్ ప్రజలను వేడుకున్నారు. నా గెలుపు కోసం నాకు మద్దతు తెలిపిన చేగూరు ఉమ్మడి గ్రామాల ప్రజలకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి లు మాట్లాడుతూ అబద్దాలకోరు, మాటల ద్వారా గారడి చేసే కేసిఆర్ కుటుంబ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అంతకుముందు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మోత్కులగూడ, ఈదులపల్లి, వెంకమ్మగూడ, బండోని గూడ, బుగ్గని గూడ, నర్సప్పగూడ లలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నరసింహులు, మాజీ సర్పంచులు గురురాజారావు, మన్నెమ్మ, కావలి కృష్ణ, నాయకులు ఎం.రాజుగౌడ్, పసుల బుచ్చయ్య, డి వేణు, సాములయ్య, వడ్డె శ్రీను, నర్సింహులు, మల్లేష్, మల్లాపూర్ యాదయ్య, రాజశేఖర్, మంకాల శ్రీశైలం, భీమయ్య, బుగ్గ శ్రవణ్, సాలయ్య, పాండు,. తులసి రామ్ నాయక్, ప్రభయ్య, లింగం, సిపిఎం శ్రీనివాస్, బొమ్మగల నర్సింహులు, రవీందర్, అబ్దుల్ గని, ఖాదర్ గోరి, కాట్న సురేందర్, చిందం నర్సింహులు, కరుణాకర్, నర్సింగ్‌రావు, బిసా బాలయ్య, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

★జడ్పీఫ్లోర్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 27):ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని రంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసే ధోరణితో ఎన్నికల వేల రైతు బంధు ఇస్తామని, సాధ్యం కాని హామీలు ఇస్తూ బూటక మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇన్ని రోజులు ఇవ్వని రైతు బంధు ఇప్పుడు ఇవ్వాలని తొందర పెట్టడం దారుణమన్నారు. ఎన్నికల కమీషన్‌కు దరఖాస్తు పెట్టినపుడు, ఎలక్షన్ కమీషన్ రైతుబంధు ఎన్నికల సమయంలో ఇవ్వకూడదని చెప్పారని ఆయన పేర్కొన్నారు.అయినా హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో చెప్పడంతో ఆయన వాఖ్యలను పరిగణలోకి తీసుకుని రైతుబంధు నిలిపి వేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 15 వేలు,కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని జంగారెడ్డి తెలిపారు. అధికార పార్టీ ఎన్నిల మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని అన్నారు.

# బీజేపీలోకి కొనసాగుతున్న భారీ వలసలు

-తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బిజెపి అధికారంలోకి రావాలి
-బిజెపి నాయకురాలు క్షమిత
-బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు బిజెపిలో చేరిక



జగదేవపూర్, మేజర్ న్యూస్ : బీసీ బిడ్డను రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేస్తానని దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ప్రకటించడంతో సీఎం ఇలాక గజ్వేల్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు రోజు రోజుకు మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా అధికార బి ఆర్ ఎస్, పార్టీలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతల్లో అసమ్మతి బయటపడుతూనే ఉంది. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేల ఆయా పార్టీలకు చెందిన నాయకులు షాకిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ఈటెల రాజేందర్ బిజెపి నుండి పోటీ చేస్తుండటంతో బిజెపి శ్రేణుల్లో నయా జోష్ అధికమై చేరికలు ఎక్కువౌతున్నాయి. ఓటర్లలో చైతన్యం బాగా కనిపిస్తుంది. బీజేపీలోకి వస్తున్న వలసలు చూసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. తాజాగా జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలను వీడి బిజెపి కండువాలను కప్పుకున్నారు. వారికి గ్రామానికి చెందిన బిజెపి పార్టి యువనాయకుడు దాసరి ఐలయ్య ఆధ్వర్యం లో సోమవారం ఈటల రాజేందర్ కోడలు క్షమిత సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన యువకులకు క్షమిత బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు దేశ ప్రధాని స్వయంగా బిసిలు అభి వృద్ధి చెందాలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బిసి నాయకుణ్ణి చేస్తానని హామీ చూసి పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుండి యువకులు బిజెపి పార్టీ లో చేరుతున్నారు. ఈ సందర్భంగా దాసరి ఐలయ్య మాట్లాడుతు దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధాని మోదీ తోనే సాధ్యమైందని అదేవిధంగా దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపి పార్టీ రాష్టంలో, దేశంలో అధికారంలో ఉండాలని అన్నారు. చాట్లపల్లి గ్రామానికి చెందిన సుమారు 45మంది యువకులు బిజెపి పార్టీ లో చేరారని అన్నారు. చేరిన వారిలో బండారి మల్లేశం, దాసరి శ్రీ శైలం, బరిగే అరుణ్, అనిల్, జహింగీర్, దాసరి కుమార్, నర్సింలు, ప్రవీణ్, బాల్ రాజ్, అనీల్, బాల్ నర్సయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టి పది సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్కరికి కూడా సరైన న్యాయం జరగలేదని అన్నారు ఒక వైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో నుండి కమలం పార్టీకి వలసలు పెరుగుతున్న సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరుతున్న వలసలను చూసి బిఆర్ఎస్ శ్రేణులకు నిద్ర పట్టకుండా చేస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

## ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఊడెం రఘువర్ధన్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య విజయవతానికి ఓటు వజ్రాయుధమని అలాంటి ఆయుధాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం రోజున స్థానిక శిశు మందిర్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, రాబోవు ఐదు సంవత్సరాలలో మన భవితవ్యాన్ని నిర్దేశించడానికి ఓటే ప్రధానం అని అన్నారు. ఓటు హక్కును వృధా చేయడం ద్వారా ప్రతిరోజు అసమర్ధుల పాలన చూడాల్సి వస్తుందని, కాబట్టి ఓటు సద్వినియోగం చేసుకొని సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వంద శాతం ఓటింగ్ జరిగే విధంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జన జాగరణ పేరుతో ఓటర్లను చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులుగా ప్రజాస్వామ్య విజయవంతవానికి తమ వంతు పాత్ర పోషిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు హక్కు మాత్రమేనని రాజ్యాంగం ద్వారా లభించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకొని ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో పాలుపంచుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య విజయవతానికి ఓటు వజ్రాయుధమని అలాంటి ఆయుధాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్ జిల్లా కోశాధికారి సురేందర్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రామ్ రెడ్డి జైపాల్ బుచ్చిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు బయలుదేరిన కౌడిపల్లి కాంగ్రెస్ నాయకులు



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కు సోమవారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా నాయకుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి నర్సాపూర్ గడ్డపై



కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు కాంగ్రెస్ పార్టీకి జనాదరణ పెరుగుతుందని గ్రామాల నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు మహిళలు స్వచ్ఛందంగా ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావడం శుభసూచికమన్నారు రాష్ట్రంలోనూ సారీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రఘు యూత్ అధ్యక్షుడు దన్ సింగ్ బిసి సెల్ అధ్యక్షుడా చార్ల శ్రీనివాస్ గౌడ్, రైలాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు, మధుసూదన్ రెడ్డి ,సత్య గౌడ్,నరహరి, రాములు పామ్ శేఖర్ ప్రకాష్ హీరియా నాయక్ ,కొండాపురం రమేష్ ,గోపాల్ ,సిద్ధి రాములు,నిరుడి పోచయ్య,, మాణిక్య రె?డ్డి గొల్ల కృష్ణయ్య ఆయా గ్రామాల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.

# ఆశీర్వదించి బిజెపిని గెలిపించండి స్థానికంగా ఉండి నర్సాపూర్ అభివృద్ధి చేస్తా



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ అభ్యర్థి మురళి యాదవ్ కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, బిజెపి పార్టీ ని ఆశీర్వదించి గెలిపించాలని నర్సాపూర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ అన్నారు సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఆయన ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలాంత జై తెలంగాణ అంటే సునీత రెడ్డి మాత్రం నై తెలంగాణ అంది అని ఉద్యమకారులపై కేసులు పెట్టించిన సునీత లక్ష్మారెడ్డి ఏ విధంగా ఈరోజు ఓట్లు అడుగుతుందని ఏద్దేవ



చేశారు. పది సంవత్సరాలుగా సునీత రెడ్డి, మదన్ రెడ్డిలు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. బిఆర్ఎస్ మాటలు జూట మాటలని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ హయాంలో భూ కబ్జాలు , అమలు?? కానీ?? హామీలు వారి నినాదమని దుయ్యబట్టారు. కేవలం రాష్ట్రంలో అగ్ర వర్గాలు రాజ్యమేలుతున్నాయని సామాజిక దృక్పథంగా బీసీలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ధరణి పేరుతో కోట్ల రూపాయలు భూములు అక్రమలకు గురైంది అన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరు నరేంద్ర మోడీ అని కరోనా సమయంలో యావత్ భారతదేశాన్ని టీకాలు తయారు చేయించిన అన్ని కుటుంబాలను కాపాడిన గొప్ప నేత అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలలో సగం వాటా కేంద్ర నిధులేనని ఆయన గుర్తు చేశారు. నేషనల్ హైవే లు నరేంద్ర మోడీ వేయించారని అన్నారు. విద్య ,వైద్యం రోడ్లు మౌలిక వసతులు బిజెపి ఎజెండా అని అన్నారు బిజెపి అధికారంలోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర ఎరువులకు కొదవ లేకుండాచూస్తామన్నారు. కెసిఆర్ దొరల పాలన ను అంతమొందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ తాలూకా అధ్యక్షుడు దిగంబర్ మండల పార్టీ అధ్యక్షుడు రాకేష్ సర్పంచ్ రాజేందర్, సర్పంచ్ లాచ్య నాయక్, నాయకులు అశోక్, శేకులు,కుమార్ ,రాజు , లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ ఉమా రామలింగేశ్వర స్వామి విగ్ర ప్రతిష్ట



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల కేంద్ర ఆవరణలోని ఆనంద నిలయం ఆవరణలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా ఉమా రామలింగేశ్వర స్వామి ఉమా పార్వతుల విగ్రహ ప్రతిష్ట పుష్ప పీఠాధిపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వ సలహాదారులు ఐఏఎస్ విశ్రాంత అధికారి కెవి రమణ చారి దంపతులు వివిధ గ్రామాల నుండి భక్తులు దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఉమా రామలింగేశ్వర స్వామి తో పాటు అష్టదిశ సాహితి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులతో ఆలయం ఓం నమో గోవింద నామ స్వరాలతో మార్మోగింది అనంతరం గజ స్థంభం అలంకరించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత ట్రస్టు సభ్యులు గట్టు రవీందర్ వైకుంఠం శివకుమార్ ట్రస్టు సభ్యులు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు భక్తులు భారీగా పాల్గొన్నారు

# గడప గడపకు ప్రచారం నిర్వహించిన మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్



జిన్నారం మేజర్ న్యూస్:శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తీలో పటాన్చెరు అసెంబ్లీ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి కి మద్దతుగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్, మున్సిపల్ బి. ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు వి.హన్మంత్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.